# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం
7.04.2026

డెయిలీ. కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి





## మోదీ, పుతిన్, జిన్‌పింగ్

# వీళ్లు మాత్రమే యుద్ధాన్ని ఆపగలరు



**• జెఫ్రీ సాచ్స్**

పశ్చిమాసియా సంక్షోభం యావత్ ప్రపంచాన్ని ఉక్కి రిబిక్కిరి చేస్తున్నది. అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఇరాన్‌పై చే స్తున్న దాడి ఆర్థిక సమస్యలు సృష్టిస్తున్నది. అయితే ప్రపంచ గ మనాన్ని మార్చుతున్న ఇరాన్ యుద్ధాన్ని ఆపే శక్తి మోదీ, పుతి న్, జిన్‌పింగ్‌లకు మాత్రమే ఉన్నట్లు అమెరికా ఆర్థికవేత్త, ప్రొఫె సర్ జెఫ్రీ సాచ్స్ తెలిపారు. ప్రపంచ విధ్వంసాన్ని వీళ్లు మాత్రమే అడ్డుకోగలరని ఆ ప్రొఫెసర్ చెప్పారు. న్యూఆర్డర్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఆ ముగ్గురు నేతలకు మంచి గుర్తింపు ఉన్నదని, వాళ్లు ఎంతో పరిణితి చెందిన వ్యక్తులు అని, అయితే ప్రస్తుత సంక్షోభాన్ని మోదీ, పుతిన్, జిన్‌పింగ్ అడ్డుకోగలరన్నారు. అమెరికా దూకుడును ఈ ముగ్గురు నేతలు ఆపగలరని ఆయన అభిప్రాయపడ్డారు.ఇరాన్ యుద్ధం ఆగాల ని, గొప్ప వ్యక్తులే దీన్ని ఆపగలరని, ప్రస్తుతం ప్రపచంలో ముగ్గురు వ్యక్తులకు మాత్రమే ఆ సామర్థ్యం ఉందని, ఆ ముగ్గురు కలి సి ఈ విపత్తును నివారించాలన్నారు. భారత ప్రధాని మోదీ, ర ష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కీలకమైన వ్యక్తులు అని, మూడు సూపర్‌పవర్ దేశాలకు చెందిన నేతల ని, ప్రపంచాన్ని వినాశనం నుంచి అడ్డుకోగలరని, బ్రిక్స్ లాంటి వేదిక ద్వారా ఈ యుద్ధాన్ని నిలువరించగలరని ఆయన అభి ప్రాయపడ్డారు.భౌగోళికంగా, నాగరికత అంశంలోనూ భారత్ కు అపార అనుభవం ఉందని, ఇలాంటి సమయంలో భారత్ నిష్క్రియాపరత్వాన్ని ప్రదర్శించరాదు అని, అమెరికా భ్రమలను కాదనే శక్తి, సామర్థ్యం , హోదా, గౌరవం అన్నీ భారత్‌కు ఉన్నట్లు జెఫ్రీ సాచ్స్ తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని నివారిం చేందుకు చైనా, రష్యాతో కలిసి భారత్ సంయుక్త నిర్ణయం తీసుకోవాలన్నారు. దృఢమైన దౌత్య విధానాన్ని భారత్ అవలం బించాలని, ప్రాంతీయంగా తమకు ఉన్న పరిచయాలను ఇండి యా వాడుకోవాలని, ఇరాన్‌తో ఆ దేశానికి సుదీర్ఘమైన సం బంధం ఉందని, బహుళ విధానాన్ని ఆచరించాలని, బ్రిక్స్ కూ టమి దేశాలు అమెరికాను వ్యూహాత్మకంగా అడ్డుకునే వీలు ఉ న్నట్లు సాచ్స్ తెలిపారు.కొందరి ఇష్టానుసారం యుద్ధం జరు గుతోందని, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్నారని, దీం తో ప్రపంచవ్యాప్తంగా మానవ, ఆర్థిక విపత్తు సంభవిస్తుందని ఆయన వెల్లడించారు. ఇరాన్ వార్ వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు పెరుగుతున్నాయి, అయితే ఈ దశలో చర్యలు తీసుకోకుంటే ప్రపంచం తీవ్ర సంక్షోభంలోకి వెళ్తుందని, ఇది ఒక దేశం పొరపాటు కాదు అని, ప్రపంచ సంక్షోభానికి దారి తీస్తున్నదని సాచ్స్ పేర్కొన్నారు. ఇరాన్‌పై పూర్తి స్థాయిలో దాడి చేస్తే అప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఇంధన శక్తి వ్యవస్థ దెబ్బతింటుందన్నారు.

## యురేనియం దోచుకెళ్లేందుకే

# ఆ డేరింగ్ ఆపరేషన్

### అనుమానాలు వ్యక్తం చేసిన ఇరాన్



అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ యుద్ధ విమాన పైలట్ ఒక రు ఇరాన్‌లో పడిపోయిన విషయం తెలిసిందే. అయితే డేరింగ్ ఆపరేషన్ ద్వారా ఆ పైలట్‌ను రక్షించినట్లు అమెరికా ప్రకటించింది. నేవీ సీల్ టీమ్ 6 కమాండోలు ఆ ఆపరేష న్ చేపట్టారు. కానీ ఆ ఆపరేషన్‌పై ఇరాన్ అనుమానాలు వ్యక్తం చేస్తున్నది. తమ వద్ద ఉన్న శుద్ధీకరించిన యురేనియంను ఎత్తుకెళ్లేందుకు అమెరికా ఆ ఆపరేషన్‌ను చేపట్టి ఉంటుంద ని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాక్వేయి తెలిపారు. దీని పై అల్ జజీరా మీడియా ఓకథనాన్ని ప్రచురించిం ది.7 వేల అ డుగల ఎత్తులో ఉన్న ఓ కొండ చీలికలో దాక్కున్న వెపన్స్ స్పెషలి స్టును అమెరికా రక్షించుకున్నది. కానీ ఆ డే రింగ్ ఆపరేషన్‌పై తమకు ఎన్నో ప్రశ్నలు ఉన్నాయని బాక్వే యి అనుమానాలు వ్య క్తం చేశారు. ఖోగిలుయే, బోయర్-అ హ్మద్ ప్రావిన్సులో తమ పైటల్ ఉన్నట్లు అమెరికా చెప్పిందని, అయితే సెంట్రల్ ఇరాన్‌లో తమ దళాలను అమెరికా దింపా లనుకున్నదన్నారు. కానీ బో యర్ ప్రావిన్సుకు, పైలట్‌ను రెస్క్యూ చేసిన ప్రాంతానికి చాలా దూరం ఉన్నట్లు బాక్వేయి తెలిపారు.యురేనియంను దొంగలిం చాలన్న ఉద్దేశంతో ..తమను తప్పుదోవ పట్టించేందుకు అమెరికా ఆ ఆపరేషన్ చేపట్టి ఉంటుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.అమెరికాఆపరేషన్‌పై తమకు అనుమానాలు ఉన్నట్లు ఆయన చెప్పారు.

# భారతీయ యువత ఉద్యోగాలు సృష్టించే వారుగా ఎదగాలి

**• కేటీఆర్**



భారతీయ యువత కేవలం ఉద్యోగాల కోసం వెతికేవారుగా కాకుండా, పారిశ్రామికవేత్తలుగా మారి ఉద్యోగాలను సృష్టించేవారుగా ఎదగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపునిచ్చారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన 'ఫైర్‌సైడ్ చాట్'లో ఆయన పాల్గొని ప్రసంగించారు.భారత్ ఆర్థిక గమనం, కృత్రిమ మేధ, వ్యవస్థాపకత, మారుతున్న ఉద్యోగ రంగాలపై తన లోతైన విశ్లేషణలను విద్యార్థులతో పంచుకున్నారు. న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్ వార్షిక సదస్సులో ప్రసంగించిన అనంతరం ప్రత్యేక చర్చ గోష్టిలో కేటీఆర్ పాల్గొన్నారు. ఐటీ, పారిశ్రామిక రంగాలు, భారతదేశ ప్రగతి, నిరుద్యోగం, యువత, గెలుపు ఓటముల వంటి అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.గడిచిన దశాబ్ద కాలంలో భారత్ భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పేర్కొన్నారు. 3జీ, 4జీ, 5జీ వంటి టెలికాం సాంకేతికతలను భారత్ ప్రపంచ దేశాల కంటే ముందుగానే అందిపుచ్చుకుందని గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు భారత్ ఒక కీలక దశలో ఉందని, ఇతర దేశాల అభివృద్ధి నమూనాలను యథాతథంగా కాపీ కొట్టే పరిస్థితి లేదని అన్నారు. సొంతంగా, వినూత్నంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.ఏఐ ముప్పు పొంచి ఉంది. .ఏఐ ముప్పు పొంచి ఉందని, అప్రమత్తత అవసరమని కేటీఆర్ సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెను మార్పులు తీసుకురాబోతోందని కేటీఆర్ హెచ్చరించారు. ఏఐ వల్ల రాబోయే రోజుల్లో మిలియన్ల కొద్దీ ఉద్యోగాలు ప్రభావితమవుతాయి. ఈ ముప్పు వాస్తవం. చాలా దగ్గరలో ఉంది. ఈ మార్పును తట్టుకోవ డానికి ప్రభుత్వాలు కానీ, సమాజం కానీ ఇంకా సిద్ధంగా లేవని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విప్లవాన్ని తట్టుకోవాలంటే యువత నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మలచుకోవాలని సూచించారు. తాజాగా ఒరాకిల్ సంస్థ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించిన అంశాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.

# టెండర్ల రద్దుకై పోరాటాలకు సిద్ధం కండి

**చేనేత కార్మికులకు సోదర సోదరిమనులకు**

**తెలంగాణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు**

**వనం శాంతి కుమార్ పిలుపు**

వాస్తవం : మోత్కూర్

టెండర్లు రద్దు చేసి టెస్కో నుండే గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఏక రూప దుస్తులు, దుప్పట్లు, తువ్వాళ్ళు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. టెండర్లు రద్దు చేయక పోతే ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర విద్యా శాఖ 2026-27 విద్యా సంవత్సరంలో గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారు చేయాలని 105.54 కోట్ల రూపాయల ఆర్డర్ ను ప్రభుత్వ రంగ సంస్థ అయిన టెస్కో కు ఇచ్చింది. ఇచ్చిన ఆర్డర్ ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోని టెస్కోకు షాక్ ఇచ్చి ప్రయివేట్ వ్యక్తుల దగ్గర కొనుగోలు చేయుటకు విద్యా శాఖ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికుల ఉపాధిని ఊడగొట్టడమే! 393 చేనేత పారిశ్రామిక సహకార సంఘాలలో పని చేస్తున్న వేలాది చేనేత కార్మికుల పొట్ట కొట్టి నడి బజార్లో పడేయడమే. అని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వనం శాంతి కుమార్ అన్నారు.ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజల కోసమే పని చేయాలని, వారి ఉపాధి కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వం పైన ఉన్నదని గుర్తు చేశారు.



ప్రభుత్వం తమ భాధ్యత మర్చిపోతే ఉద్యమాలు పోరాటం ద్వారా గుర్తు చేయాల్సిన బాధ్యత చేనేత కార్మికులు, చేనేత పరిశ్రమ శ్రేయోభిలాషుల మీద ఉన్నదని అన్నారు.తెలంగాణ చేనేత కార్మిక సంఘం పిలుపుతో 2025 నవంబర్ 20 వ తేదీన కమిషనర్ కార్యాలయం ముందు వేలాది మంది చేసిన ధర్నాతో వేలాది మంది చేనేత కార్మికులకు ఋణమాఫీ జరిగిందని అన్నారు. 2026 మార్చి 25 న ఇందిరా పార్కు హైదరాబాద్ వద్ద జరిగిన ధర్నాతో రాష్ట్రంలో నిన్న జరిగిన గ్రామ సభలలో వేలాది మంది చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకం అమలు అయ్యింది. జియో టాగ్ ఉన్న చేనేత కార్మికులకు 4500/- రూపాయలు అనుబంధ కార్మికులకు 1500/- చొప్పున మంజూరు అయినవి. వాటిని త్వరలో హ్యాండ్ లూమ్ టెక్స్ టైల్ అసిస్టెంట్ డైరెక్టర్ గారు పంపిణీ చేస్తారు. 13 సంవత్సరాల నుండి ఎన్నికలు జరగకుండా ఉన్న చేనేత పారిశ్రామిక సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చేనేత కార్మికుల పోరాటం వల్లనే కొలిక్కి వచ్చి సహకార సంఘంల ఓటరు లిస్టులు తయారు చేయుటకు ఆదేశాలు వచ్చినవి.చేనేత కార్మికుల అలుపెరగని పోరాటాల వలననే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. పోరాటాలలో పాల్గొని విజయవంతం చేసిన చేనేత కార్మికులకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ టెస్కో నుండి కొనుగోలు చేయకుండా అడ్డదారిన ప్రవేశ పెట్టిన టెండర్ల విధానానికి వ్యతిరేకంగా భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం కావాలని చేనేత సోదర సోదరీమణులకు విజ్ఞప్తి చేశారు.త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం చేయాల్సిన డిపాజిట్ పది నెలల నుండి చేయడం లేదు. నేతన్న భీమా పథకంలో టెస్కో నుండి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియో రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదు.పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్నట్లుగా మన సమస్యల పరిష్కారానికి మనమే ఉద్యమించాలి.ఎవరో వస్తారని ఏదో చేస్తారని భ్రమలో ఉండకుండా తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఇచ్చే పిలుపు అందుకుని ఉద్యమానికి ఉద్యుక్తులవ్వాలని కోరుకుంటున్నాను. ఈ ప్రెస్ మీట్ లో రాష్ట్ర కార్యదర్శి శ్రీ ముషం నరహరి గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కూరపాటి రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ పసునూరి యాదయ్య గారలు పాల్గొన్నారు.

# కాటారంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వాస్తవం : కాటారం

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ జెండాను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణ రెడ్డి ఎగరవేశారు. అనంతరం ఆయనతో పాటు మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా భారతీయ జనతా పార్టీ నిలిచిందన్నారు.వాజపేయి నాయకత్వం నుండి ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిపాలన వరకు దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశ ప్రజలు మళ్లీ మోదీనే ప్రధానిగా కోరుకుంటున్నారని, కార్యకర్తలను ప్రోత్సహించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లే పార్టీ బీజేపీ మాత్రమేనని తెలిపారు. ఈ నెల 8 వరకు గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.తదుపరి స్వీట్లు, పండ్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొహమ్మద్ రఫీ, దుర్గం తిరుపతి, బండం మల్లారెడ్డి, జిల్లెల్ల శ్రీశైలం, దోలి అర్జయ్య, మండల ప్రధాన కార్యదర్శులు బొంతల రవీందర్, మంత్రి సునీల్, ఆత్మకూరి స్వామి యాదవ్, గంట అంకయ్య, ఐత వీరారెడ్డి, కట్టెకోళ్ల పర్వతాలు, ఇంజమూరి సాధనందం, బొడ్డు ఆశయ్య, చిర్ర సురేష్, కొండా రాము, జిలేష్, గంట రామచంద్రం, చిలుముల శ్రీనివాస్, వేముల లింగయ్య, అన్నావేనా సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల**

**నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి



సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన ఆర్.రాధ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అంతర్గాం మండలం విస్సంపేట గ్రామానికి చెందిన పి.కిట్టయ్య తాము బర్రెలు కాసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తమకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన మోత్కూరు విద్యార్థిని విద్యార్థులు

వాస్తవం : మోత్కూర్



ఈనెల 5వ తేదీ ఆదివారం రోజున భువనగిరి శ్రీ ప్రశాంతి నికేతన్ స్కూల్ ఆవరణలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే దు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ పోటీలకు మోత్కూర్ వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అనేక గోల్డ్ సిల్వర్ బ్రాంజి మెడల్స్ సాధించారని కరాటే సీనియర్ మాస్టర్ అన్నెపు వెంకట్ తెలిపారు. 15 సంవత్సరాలు లోపు అమ్మాయిల బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో నిమ్మల సాక్షి గోల్డ్ మెడల్ సాధించిన ది.డి శివప్రసన సిల్వర్ మెడల్ సాధించినది .12 సంవత్సరాల లోపు అమ్మాయిల బ్లాక్ బెల్ట్ కటావిభాగంలో ఎం. అద్వైత గోల్డ్ ఎన్ సోనాక్షి సిల్వర్ మెడల్ ఏ .సిరివెన్నెల బ్రాంజి మెడల్స్ సాధించినారు. 12 సంవత్సరాలు లోపు బ్లాక్ బెల్ట్ అబ్బాయిల కటా విభాగంలో బి. శ్రీమాన్ గోల్డ్ బి శ్రీరామ్ సిల్వర్ కే శ్రేయాన్స్ బ్రాంజి మెడల్ సాధించినారు 15 సంవత్సరాల లోపు అమ్మాయిల బ్రౌన్ బెల్టు కటా విభాగంలో ఎం .విమల శ్రీ గోల్డ్ మెడల్ సాధించినది. 12 సంవత్సరాల లోపు బ్రౌన్ బెల్టు అమ్మాయిల కటావిభాగంలో బి .శ్రీ లలిత గోల్డ్ పి అభి శ్రీ బ్రాంజ్ మెడల్ సాధించినారు. 12 సంవత్సరాల లోపు బాలుర బ్రౌన్ బెల్ట్ కటావిభాగంలో కే శివకృష్ణ గోల్డ్ మెడల్ సాధించినాడు అలాగే పరుపులు బెల్టు కటావిభాగంలో ఏ .ప్రేమ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించినాడు. బ్లూ బెల్ట్ కటా విభాగంలో ఏ .అంజిత్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించినాడు. బ్లాక్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో బి .రేణు శ్రీ గోల్డ్ మెడల్ సాధించినది వైట్ బెల్ట్ కటావిభాగంలో ఆర్ .చరణ్ గోల్డ్ మెడల్ ఆర్. యశ్వంత్ బ్రాంజి మెడల్ సాధించారని వెంకట్ తెలిపారు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను ఇండియ గ్రాండ్ మాస్టర్ పి .బాలరాజు ,ఆయా పాఠశాల కరస్పాండెంట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్స్ కనుక రాజు ,పురుగుల శీను, పోచం మచ్చేందర్ ,పుల్కరం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అణచివేత, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపు

బిటీ రణధీవే 36వ వర్ధంతి నివాళులు

స్వాతంత్ర్య సమరయోధుడు, కార్మిక నేత బిటీ రణధీవే

కుల వివక్ష, బీజేపీ విధానాలపై తీవ్ర వ్యతిరేకత



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సామాజిక అణచివేత, కుల వివక్ష, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలి. కార్మికుల మధ్య కుల విభేదాలు ఉండరాదు. రైతు కుటుంబాల నుండి వచ్చిన కార్మిక వర్గం రైతాంగాన్ని, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలి అని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. సిఐటియు గజ్వేల్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణధీవే 36వ వర్ధంతి నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ బీటీ రణధీవే 1904లో బొంబాయిలో జన్మించారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటూ కార్మికులందరినీ ఐక్యం చేసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం జరిపారు అని తెలిపారు. భగత్ సింగ్ ఉరిశిక్ష, మీరాట్ కుట్ర కేసుల సందర్భంగా గాంధీజీని నిలదీశారని తెలిపారు. 1936లో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పాటు చేసి ఉద్యమాలు నిర్వహించారని, అనంతరం కార్మిక విభేదాల కారణంగా సంఘం నుండి బయటకు వచ్చి 1970లో కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడం కోసం సిఐటియును ఏర్పాటు చేసి వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేశారు అన్నారు. దేశవ్యాప్తంగా రైల్వే కార్మికుల సమ్మె, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కార్మిక హక్కుల కోసం పోరాటం, బోనస్ తొలగింపును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఉద్యమం, 1982లో సార్వత్రిక సమ్మె నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు భిన్నంగా వ్యవహరిస్తుంది. రాజ్యాంగ హక్కులను కలరాస్తుంది. కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతాంగానికి వ్యతిరేకంగా చేస్తున్న చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి అన్నారు. దళితులు, ఆదివాసులపై జరుగుతున్న దాడులను ఖండించి దేశ రక్షణకు ఉద్యమించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, భాషయ్య, వెంకట్ రాములు, బాలరాజు, మనోజ్ కుమార్, నర్సింలు, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి జిఎంలు



వాస్తవం : రామగిరి

సింగరేణి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని,ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.సోమవారం స్థానిక విటిసి లోని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించే ఉచిత డ్రోన్ టెక్నీషియన్ నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని,శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా,పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని,ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి,ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని,సమీప గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాలు పెంచడానికి సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ లో భాగంగా ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ముందు ముందు డ్రోన్ టెక్నాలజీ ఉపయోగం చాలా అవసరమని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం కావలని అన్నారు. అనంతరం మోడల్ రూమ్, నూతనంగా నిర్మిస్తున్న ట్రైనింగ్ గ్యాలరీలను సందర్శించి,పరిశీలించారు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బి.వి.సత్య నారాయణ,మేనేజర్ సుజీత్,డివై ఎస్ఇ శ్రీనివాస్,శిక్షకులు వెంకటేశ్వర రావు,అభ్యర్థులు పాల్గొన్నారు.

## కాటారం పీహెచ్‌సీలో ఆహార భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం



వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ఎం. మౌనిక ఆధ్వర్యంలో ఆహార భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా "ఆహార భద్రత అందరి బాధ్యత" అని పేర్కొంటూ, ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం, కల్తీ లేని ఆహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.పాలలో నీటి కల్తీని గుర్తించే విధానం, చక్కెరలో సుద్ద కల్తీని పరీక్షించే పద్ధతి, ధాన్యాలలో మలినాలను గుర్తించే సరళ మార్గాలు, అయోడిన్ కలిగిన ఉప్పును గుర్తించే విధానాలను వివరించారు. అలాగే పుష్టి కలిగిన ఆహారాల్లో ఉండే విటమిన్లు ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో తెలియజేశారు.వంటశాలలో పరిశుభ్రత పాటించడం, పాత్రలను శుభ్రంగా ఉంచుకోవడం, త్రాగునీరు, ఆహారాన్ని మూతపెట్టి నిల్వ చేయడం, తినే ముందు మరియు తరువాత చేతులు శుభ్రం చేసుకోవడం వంటి అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. అలాగే ఎల్లప్పుడూ వేడి ఆహారం తీసుకోవాలని, నిల్వ ఉన్న పదార్థాలను నివారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనికతో పాటు జిల్లా వ్యాధి నియంత్రణ బృందం సభ్యులు కాపర్తి రాజు, ఆరోగ్య సహాయకుడు సమ్మయ్య, మహిళా ఆరోగ్య సహాయకురాలు నిర్మల, ఆశా కార్యకర్తలు స్వరూపరాణి, సమ్మక్క, లలిత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

సౌకర్యాలపై ఆలయ ఇంఛార్జి ఈవో పర్యవేక్షణ



వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ ఇంఛార్జి ముఖ్య కార్యాచరణ అధికారి అంజనా రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న లడ్డు తయారీ విభాగం, లడ్డు కౌంటర్, పులిహోర ప్రసాదం నాణ్యత, అలాగే అన్నదాన సత్రంలో భక్తులకు అందిస్తున్న వన్డే భోజన సదుపాయంను పరిశీలించారు. అంతేకాకుండా నిత్య కళ్యాణం నిర్వహణ, సంబంధిత రికార్డులు, భక్తులకు తాగునీరు అందించే చలివేంద్ర కేంద్రం వంటి సౌకర్యాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో ఆలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తుల పంపిణీ



వాస్తవం : ముప్కాల్

ముప్కాల్ మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల, ప్రీ ప్రైమరీ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్, స్పోర్ట్స్ డ్రెస్, టై, బెల్ట్ లను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్కుంట ని శాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మండల వి ద్యాధికారి యం.గంగారాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరా రు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, వార్డు సభ్యులు రాజేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనికేశి రఘు, శ్రీనివాస్ ఉపాధ్యాయులు సాయిలు, స్వప్న తదితరులు పాల్గొన్నారు..

# కొడిమ్యాలలో ఘనంగా బిజెపి47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



వాస్తవం : కొడిమ్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల లోని పార్టీ కార్యాలయంలో సోమవారం బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి బిజెపి మండల అధ్యక్షులు బండ నరసింహా రెడ్డి పార్టీ జెండా నుఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు బండ నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ దేశంలోని 140 కోట్ల ప్రజల ఆకాంక్షలను సుపరి పాలన లక్ష్యంగా పార్టీ అనేక సంస్కరణలు చేపడుతూ అంత్యోదయ సిద్ధాంతంతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందేలా కృషి చేస్తుందన్నారు 1980 ఏప్రిల్ 6న మాజీ ప్రధాని మంత్రి అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ ఆవర్భించిందని ఈ 47 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు .పార్టీ కార్యకర్తల కృషి శ్రమ త్యాగాలు పోరాటాల ఫలితంగా బిజెపి ఈ స్థాయికి ఎదిగి ఈరోజు కేంద్రంలో, అనేక రాష్ట్రంలో అధికారంలో ఉందని పేర్కొన్నారు. దేశాన్ని అవినీతి బంధు ప్రతి, కులమత ఓటు బ్యాంకు రాజకీయాల నుండి విముక్తి చేస్తూ అభివృద్ధి దశగా నడిపిస్తున్నామని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి విజన్ తో రానున్న రోజుల్లో రాష్ట్రంలో పార్టీ అధికారం లోకి వస్తుందని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఏలేటి నరసింహారెడ్డి ,నాంపల్లి రాజేశం, అంకం పద్మ-జనార్ధన్, వడ్లకొండ బుచ్చి రాములు, బైరి హరీష్ కడకుంట్ల శోభన్, పెద్ది శ్రీను, అనిల్, దేవరాజం, లక్ష్మణ్ ,శంకర్, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ హాజరు నమోదు విఫలం

## కూలీల వెనుదిరుగు, పనులపై ప్రభావం



వాస్తవం : కాటారం

కాటారం మండలంలో ఉపాధి హామీ పథకం పనుల్లో ఆధార్ ఫేస్ అథెంటికేషన్ సమస్యలు రోజురోజుకు హాజరు నమోదు సమయంలో "ఫేస్ మిస్‌మ్యాచ్" చూపించడంతో పలువురు కూలీల హాజరు నమోదు కావడం లేదు.దీంతో పనిమైదానాలకు ఉదయం నుంచే చేరుకున్న కార్మికులు గంటల తరబడి ఎదురుచూసినా హాజరు పడకపోవడంతో తీవ్ర నిరాశకు గురై వెనుదిరుగుతున్నారు. హాజరు నమోదు కాకపోవడంతో ఆ రోజు దినసరి కూలి కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్య ప్రభావంతో కూలీలు ఉపాధి పనులకు రావడం తగ్గుతున్నట్లు తెలుస్తోంది. కొందరు కార్మికులు ఇతర పనుల వైపు మొగ్గుచూపుతూ ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను వెతుక్కుంటున్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న ఫేస్ మిస్‌మ్యాచ్ సమస్యను తక్షణమే పరిష్కరించి, అవసరమైతే ప్రత్యామ్నాయ హాజరు విధానం అమలు చేయాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమ స్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి ముదిరాజ్



వాస్తవం : మనోహరాబాద్

ప్రపంచంలోనే అతిపెద్ద సంఖ్యలో సభ్యత్వం ఉన్నటువంటి పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ అన్నారు.భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్,భూషబోయిన చంద్రశేఖర ముదిరాజ్,మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి మండలంలోని అన్ని గ్రామాలలో బిజెపి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే విశ్వ గురువుగా నిలుస్తుందని అన్నారు.పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి,కూచారం మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి,కొత్తూరి మల్లేష్ ముదిరాజ్,ఎర్ర కృష్ణ,ఎల్లేష్ యాదవ్, నర్సింలు ముదిరాజ్,సాదు వెంకటేష్,శ్రీశైలం నాగు ముదిరాజ్,నర్సుగారి స్వామి,బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు ,చెట్టి రాజు,ప్రవీణ్ చారి,వెంకటేష్,భాస్కర్ ముదిరాజ్,ఎర్ర శేఖర్,మంచి సాయిరామ్,భూపాల్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



వాస్తవం : సిరిసిల్ల

విద్యుత్ సరఫరాను మరింత మెరుగు పరచడంలో భాగంగా ప్రతిపాదిత నూతన సబ్‌స్టేషన్ స్థలాలను సిరిసిల్ల మండలంలోని సుభాష్ నగర్, వేములవాడ, చందుర్తి మండలం లోని లింగంపేట , ఎన్గల్ గ్రామాల్లో కొత్త సబ్‌స్టేషన్ స్థల పరిశీలనను సోమవారం ఎన్ పి డీసీఎల్ డైరెక్టర్ ప్రాజెక్ట్ వి మోహన్ రావు పరిశీలించారు. సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి భిక్షపతి, డివిజనల్ ఇంజనీర్ సిరిసిల్ల అంజయ్యతో కలిసి స్థలాలను సందర్శించి, సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అనుకూలత, భూసౌకర్యాలు, సాంకేతిక అంశాలపై సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రాజెక్ట్ వి మోహన్ రావు మాట్లాడుతూ...సిరిసిల్ల ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని, వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కొత్త సబ్‌స్టేషన్ లు ఎంతో గానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుతో లో వోల్టేజ్ సమస్యలు తగ్గి, సరఫరా వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

# మందుకు బానిసై చింతల్ చందా నివాసి మృతి



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణ్ చందా మండలంలోని చింతల్ చందా గ్రామానికి చెందిన బండల శైలేందర్ వయసు 31 సంవత్సరాలు కులము రెడ్డిక వృత్తి గత రెండు సంవత్సరాల నుండి మద్యానికి బానిసై ఇంట్లో కల్లు త్రాగడానికి పైసలు కావాలి అని తన తల్లితో గొడవ పడుతుండే వాడు. అలాగే 28.3. 2026 రోజున మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు కూడా తన తల్లితో డబ్బులు గురించి గొడవపడి క్షణికావేశంలో జీవితం పై విరక్తి చెంది ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగగా తన తల్లి వెంటనే చూచి చికిత్స నిమిత్తము నిర్మల్ కు తరలించగా అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం ప్రతిభ హాస్పిటల్ నిజామాబాద్ కు తరలించినారు మృతుడు చికిత్స పొందుతూ సోమవారము ఉదయము మూడు గంటల సమయంలో మరణించినాడు మృతుని యొక్క తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణి గారు తెలపడం జరిగింది.

# సిరిసిల్లలో ఈట్ రైట్ వాకథాన్



వాస్తవం : సిరిసిల్ల

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య అవగాహన పై ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో ఈట్ రైట్ వాకథాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.సిరిసిల్లలోని అంబేద్కర్ చౌక్ నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చెందిన వైద్య, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ కళాశాలల విద్యార్థులతో కలిసి ఈట్ రైట్ వాకథాన్ నిర్వహించారు. పోషకాహారంపై రూపొందించిన పోస్టర్ లతో ర్యాలీ తీశారు.

# వార్డు సభ్యులకు శిక్షణ ప్రారంభం



వాస్తవం : ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలో సోమవారం రోజు ఉదయం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పంచాయితీ వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపిడివో రమేష్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ తరగతులు సోమవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు కొనసాగుతాయని అన్నారు. వార్డు సభ్యులు కచ్చితంగా రోజు వారిగా హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో గౌస్ మోహినోద్దిన్, టీఓటీలు భరత్ స్వరూప్, శ్రీకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు..

# గ్రామీణాభివృద్ధి మహిళ సాదికారతే లక్ష్యం

## ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం

వాస్తవం : కొడిమ్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. మండలంలోని నమిలికొండ, పూడూరు, తిర్మలాపూర్, సురంపేట గ్రామాల్లో మహిళా స్వశక్తి సంఘాల నూతన భవనాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఈ భవనాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. చింతలపల్లి, కోనాపూర్ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ భవనాలు గ్రామ పరిపాలనను మరింత సమర్థవంతంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దమ్మయ్యపేట గ్రామంలో మహిళా గ్రామ సమైక్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి, అదే



గ్రామంలో కొత్త గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామీణ అభివృద్ధి, మహిళల శక్తివంతీకరణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు ,నాయకులు, మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు న్నారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ డి సి సి బి వైస్ చైర్మన్ మరియు జెడ్పిటిసి



వాస్తవం : లక్ష్మణ చందా

ప్రతిష్టత్మక బాసర ఆలయం పునర్ న్నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ సోమవారం ధన్యవాదములు తెలిపారు. జిల్లా అభివృద్ధి కి మరిన్ని నిధులు ముఖ్యమంత్రి మంజూరు చేస్తారు అని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.వడగళ్ళ వానలతో తీవ్రంగా పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం మద్దతు ధరతో ధాన్యన్ని కొనుగోలు చేసి ఆదుకో?వాలని విజ్ఞప్తి చేశారు. దళారులు తక్కువ ధరకు మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను నష్టపరుస్తున్నారు అని మొక్కజొన్న కొనుగోలు కేంద్రలు ప్రారంబించాలని కోరారు. దళారులకు మొక్కజొన్న అమ్ముకోవడం వల్ల దాదాపు ఒక ఎకరానికి 10 వేల రూపాయలు వరకు నష్టం జరుగుతుంది అని అన్నారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులను ఆదుకుంటుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

# తాగు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం

వాస్తవం : దౌల్తాబాద్

గ్రామంలో తాగు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ మద్దెల వనజ స్వామి అన్నారు. దౌల్తాబాద్ మండలంలోని గొడుగుపల్లి గ్రామ బీసీ కాలనీలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మిషన్ భగీరథ నీరు అందేలా పైప్‌లైన్ ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ కాలనీలో నివసిస్తున్న ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించి పైప్‌లైన్ వేయించినట్లు తెలిపారు. గ్రామంలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటూ ప్రజలకు తాగునీరు సకాలంలో అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, ఉప సర్పంచ్ దుర్గని దీపిక, పంచాయతీ కార్యదర్శి



మల్లేశం, వార్డు సభ్యులు దుర్గని నర్సింలు, మంత్రి కర్ణాకర్, మద్దెల భాగ్యలక్ష్మి, నట లింగం, నల్ల నరేష్, మద్దెల మల్లేష్, కుమారి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలి



## ప్రజావాణిలో 253 దరఖాస్తులు స్వీకరణ రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు.అర్జీలను తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మొత్తం 253 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఓ లు వెంకటేశ్వర్లు, రాధా బాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, పాల్గొన్నారు.

# అంగన్వాడీ నిర్మాణంతో చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు

వాస్తవం : దౌల్తాబాద్

అంగన్వాడీ నిర్మాణంతో చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని సర్పంచ్ గజ్వేల్ దుర్గేశ్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం దీపాయంపల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి జేసిబి సహాయంతో చదును చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ భవనం నిర్మాణం పూర్తయితే గ్రామంలోని చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అవసరమైన సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడీ భవనం నిర్మాణ పనులను త్వరితగతిన



పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మస్కూరి శ్రీశైలం,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కక్షిదారులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరం

## ప్రారంభించిన వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్

వాస్తవం : వేములవాడ

వేసవి వేడి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కోర్టుకు వచ్చే కక్షదారుల సౌకర్యార్థం వేములవాడ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ.. ..కోర్టుకు విచారణల కోసం వచ్చే కక్షదారులు, న్యాయవాదులు, ప్రజలు తీవ్ర ఎండలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.వారికి తాగునీటి సౌకర్యం అందించడం ద్వారా కొంత వరకు ఉపశమనం కలిగించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని



తెలిపారు. చలివేంద్రం ద్వారా శుద్ధమైన చల్లని తాగునీరు అందుబాటులో ఉండటంతో కోర్టుకు వచ్చే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, న్యావాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం



ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం

వాస్తవం : కొడిమ్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. మండలంలోని నమిలికొండ, పూడూరు, తిర్మలాపూర్, సురంపేట గ్రామాల్లో మహిళా స్వశక్తి సంఘాల నూతన భవనాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మహిళల ఆర్థిక సాధికారత కు ఈ భవనాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. చింతలపల్లి, కోనాపూర్ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ భవనాలు గ్రామ పరిపాలనను మరింత సమర్థవంతంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దమ్మయ్యపేట గ్రామంలో మహిళా గ్రామ సమైక్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి, అదే గ్రామంలో కొత్త గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామీణ అభివృద్ధి, మహిళల శక్తివంతీకరణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు. ఈకార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,మండల అధికారులు,నాయకులు,మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు న్నారు.

# ముప్కాల్ మండలంలోని న్యూ హారిజోన్స్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని







వాస్తవం : ముప్కాల్

నిజామాబాదు..ముప్కాల్ మండలంలోని న్యూ హరజాన్స్ పాఠశాలలో స్పోర్ట్స్మీట్ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించినటువంటి వివిధ కార్యక్రమాల బహుమతులను మరియు లయన్స్ క్లబ్ తరుపున మా పాఠశాల విద్యార్థులకు అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ముప్కాల్ ఏ.ఎస్.ఐ తోగర్ల సురేష్ మెడల్స్ అందించడం జరిగింది అన్ని రంగాల లో కూడా ముందుదాలని మీ ప్రతిభలు దేశానికి ఎంతగానో ఉపయోగపడాలని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలోపాఠశాల యాజమాన్యం వివిధ గ్రామాల నుండి విచ్చేసిన సర్పంచ్ లకు శాలువా మెమెంటో లతో సత్కారించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ముప్కాల్ ఏ. ఎస్.ఐ. సురేష్ గారు పాఠశాల కరస్పండెంట్ భూస రత్నాకర్, నల్లూర్ సర్పంచ్ బర్కుంట గంగాధర్,కొత్తపల్లి సర్పంచ్ బర్కుంట గంగాధర్,మెండోరా సర్పంచ్ ప్రమోద్,కోడిచర్ల సర్పంచ్ వేల్పూర్ శ్రీనివాస్,లయన్స్ క్లబ్ చైర్మన్ చాకు లింగం ప్రిన్సిపాల్ రుక్మిణి, శ్రీదేవి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముందస్తు బడిబాట

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంటింటా ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే భోధన అందిస్తున్నామని, ఉచిత పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకలు అదిస్తు ఉచిత రెండు జతల యూనిఫాం అందిస్తున్నామని, విశాలమైన తరగతి గదులలో డిజిటల్ భోధనతో పాటు శారీరక ధారుడ్యం కోసం ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పిస్తున్నామని, ప్రతి వారం పిల్లల ప్రగతి కొలమాణానికి మూల్యాంకన నిర్వహిస్తున్నామని, వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక శ్రద్ద వహించి తదనుగుణంగా



పరీక్షలు నిర్వహిస్తున్నామని, అదేవిదంగా శారీరక ఎదుగుదల కు పౌష్టికాహారం, రాగిజావ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బొడిగె లావణ్య- అనిల్. ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి పాల్గొన్నారు.

# ఫీజుల వేధింపులకు గురిచేస్తున్న గౌతమ్ మోడల్ స్కూల్ నీ సీజ్ చేయాలి

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

ప్రవైట్ యాజమాన్యాలకు తొత్తుగా మారి ఎం ఈ ఓ వెంకటయ్య గని సస్పెండ్ చేయాలి

వాస్తవం : శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి ప్రాంతం లోఉన్న గౌతమ్ మోడల్ పాఠశాల ను సీజ్ చేసి ఆ పాఠశాల యాజమాన్యం పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలనిమరియు ప్రవైట్ పాఠశాలలో ఫీజు దోపిడీ ను అరికట్టాలి అని ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి నీ కలిసి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి మాట్లాడుతూ....పలు మార్లు ఎం ఈ ఓ కి ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. మదీనాగూడ మైత్రి నగర్ లో గల గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యం ఫీజుల వేధింపుకు అడ్డు అదుపు లేకుండా పోయింది.అనేకమంది విద్యార్థులు రెండు నెలల పాటు పాఠశాలలకు రాని పరిస్థితి నెలకొంది తల్లిదండ్రులు కొన్ని రోజులు గడువు అడిగిన ఇచ్చే పరిస్థితి లేదు వీరి చేష్టలకు ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తల బాదుకుంటున్న పరిస్థితి ఉంది. ప్రతి సంవత్సరం 15% - 30 % ఫీజుల పెంపు మరియు బుక్స్ యూనిఫాం పేరుతో 12000 దోపిడి అకడమిక్ ఇయర్ స్టార్ట్ అవకముందే మార్చ్ నుండే వసూళ్లు ప్రారంభించారు.పదవ తరగతి విద్యార్థికి 78000/- ఫీజు ఉండగా 75000/- రూ కట్టినా మిగిలిన 3000 రూ లకు విద్యార్థికి హాల్ టికెట్ ఇవ్వకుండా వేధించారు.నేనే సంఘా రాష్ట్ర అధ్యక్షున్నిగా ఆ పాఠశాల కి స్వయంగా వెళ్ళి 3000 రూపాయలకు ఎందుకు ఆపుతున్నారు అడగగా ను



వ్వు కట్టు అంటూ మాట్లాడారు.శేరిలింగంపల్లి ఎం ఈ ఓ ఫోన్ చేయగా వారితో కూడా 3000 కట్టాలి కదా సార్ అని ప్రిన్సిపల్ సంధ్యారాణి అనగా అలాగే ఉంటారు.అమ్మ పిచ్చి ముండాకొడుకులు అంటు విద్యార్థుల తల్లితండ్రులను తిడుతూ యాజమాన్యానికి అనుకూలంగా ప్రభుత్వ అధికారిని అని మార్చి పోయి మాట్లాడారు చేసేది ఏమి లేక నేను ఆ 3000 కట్టి విద్యార్థికి హాల్ టికెట్ ఇప్పి పించాను.ప్రిన్సిపాల్ సంధ్య రాణి వ్యవహార శైలి తల్లి తండ్రుల పట్ల చాలా హేళనగా బంగారం గిరి పెట్టి పీజులు కట్టాలి అని హుకుం జారీ చేస్తుంది.మా విద్యార్థి సంఘం నాయకులను ఫీజు గురించి మాట్లాడానికి వెళ్తే చేసేవన్ని వెదవ పనులు అని తిట్టడం ఇదంతా కూడా వారి అహం కు నిదర్శనం వారి వాళ్ళ తల్లితండ్రులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారు.కావున గౌతం మోడల్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని,గుర్తింపు రద్దు చేయాలనీ ఆయన రాష్ట్ర ప్రభుత్వాని డిమాండు చేశారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ జండా ఆవిష్కరణ

భోజనం టైం అవుతుంది

వాస్తవం : శేర్లింగంపల్లి

భారత్ మాతాకీ జై మియాపూర్ డివిజన్లో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్బిఆర్ అపార్ట్మెంట్ వద్ద జండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు శ్రీ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"భారతీయ జనతా పార్టీ దేశ సేవకు అంకితమైన పార్టీ. ప్రతి కార్యకర్త దేశభక్తి, సేవా భావంతో పనిచేస్తూ పార్టీని మరింత బలపరచాలి. ప్రజల సమస్యల పరిష్కారమే మన ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ గౌడ్,మాణిక్ రావు , మనోహర్, గుం




డె గణేష్ గారు, రాజేష్, అభిరామ్ రత్నకుమార్, విజేందర్, జ -జిరావు శ్రీను,, చందు, కమల్ పాండే, చోటూరాం,, రాము, , పినాగులు,, అప్పారావు ,వినోద్, శివ భాష, ప్రభాకర్, మన్యం వెంకట్, వెంకటరమణ, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు ,పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గజ్వేల్ బంద్‌కు భారీ స్పందన

## వంటేరు ప్రతాప్ రెడ్డి పిలుపుతో భారీ ర్యాలీ
## ఆంక్షా రెడ్డితో సహా 44 మందిపై కేసు
## బస్ డిపో ముందు ధర్నా




వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి ఘటనకు నిరసనగా బీఆర్ఎస్ పిలుపునిచ్చిన బంద్‌కు పట్టణం పూర్తిస్థాయిలో స్పందించింది. ఉదయం నుంచే రోడ్లపై బీఆర్ఎస్ శ్రేణులు దిగొచ్చారు. వ్యాపార, విద్యాసంస్థలు మూతపడ్డాయి. రవాణా వ్యవస్థ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 4న, సిద్దిపేట డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షా రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ కార్యకర్తలు కేసీఆర్ క్యాంపు కార్యాలయంలోకి చొరబడి సీఎం రేవంత్ రెడ్డి ఫొటోను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కార్యాలయ తలుపులు, కిటికీ అద్దాలు, ఫర్నీచర్‌కు నష్టం వాటిల్లింది. దీంతో బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేయడంతో, ఆంక్షా రెడ్డితో సహా 44 మంది కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేశారు. బంద్‌లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ బస్ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. తెల్లవారుజాము నుంచే బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అనంతరం గజ్వేల్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఇతర వాహనాలపై ఆధారపడవలసి వచ్చింది. అలాగే, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆంక్షా రెడ్డి ఇంటి ముట్టడికి ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ స్వల్ప వాగ్వాదం, తోపులాట జరిగింది. పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. బస్ డిపో ఎదుట ధర్నా చేస్తున్న ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను, ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇప్పుడు కేసీఆర్ ఆఫీస్ ధ్వంసం చేశారు. ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని ఆరోపించారు. అనంతరం ఆయనతో సహా నలుగురు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకోగా, కొద్దిసేపటికే విడుదల చేశారు. ఈ చర్యపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గజ్వేల్ ఘటన రెండు రోజుల్లోనే బంద్ రూపంలో మారడం, బీఆర్ఎస్ శ్రేణుల్లో కనిపిస్తున్న సంఘటిత స్పందన ప్రతిపక్ష సామర్థ్యాన్ని చాటిచెప్పాయి. రాబోయే రోజుల్లో ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో మరింత ఉద్రిక్తతకు దారితీసే అవకాశం ఉంది.

# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



## సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి

వాస్తవం : రామగిరి

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఉపాధి హామీ పనులు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పరిశీలించారు.గ్రామ అభివృద్ధి దిశగా ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో పారదర్శకత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఎలాంటి అవకతవకలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఉపాధి హామీ కార్మికులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కొమురయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపి జెండా ఆవిష్కరణ ఎల్లారెడ్డిపేట మండలంలో



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల శాఖ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు చల్ల సత్యం రెడ్డి, పిట్ల శైలేశం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకునేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



వాస్తవం : మంచిర్యాల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య తెలిపారు.సోమవారం జిల్లాలోని కోటపల్లి మండలంలోని కోటపల్లి, మల్లంపేట, నీల్వాయి గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, త్రాగునీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ అంశాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలని, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్ణీత విస్తీర్ణంలో నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. నిర్మాణ దశకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అలాగే వ్యవసాయ క్షేత్రాలలో వరి వంగడాల తయారీ విధానాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నీల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయం నూతన భవనం, గ్రామంలో కంపోస్ట్ షెడ్‌లో తయారు అవుతున్న ఎరువును ఆయన పరిశీలించారు.తదుపరి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన అందించాలని, విద్యార్థుల సంఖ్య పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి, మండల పంచాయతీ అధికారి వెంకటేష్, పంచాయతీరాజ్ ఏఈ ప్రదీప్, గృహ నిర్మాణ శాఖ ఏఈ కార్తీక్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్‌ఓసి మంజూరు చేసిన ఆది శ్రీనివాస్

వాస్తవం : వేములవాడ రూరల్


VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

The Director, M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

The Hon'ble Chief Minister desires that the treatment of Saha Malleshamn, S/O Komuraiah, ... SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,05,000/- (Rupees Two Lakh Five Thousand Only) ...

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

వేములవాడ రూరల్ మండలం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన ఏశ మల్లేశం తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు.నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేల చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి రూ. 2,05,000 ఎల్ఓసి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు.చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రఆది శ్రీనివాస్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రామగుండం 29 డివిజన్‌లో రోడ్ కబ్జా రోహి వాటర్ ప్లాంట్ గల్లి

వాస్తవం : రామగుండం రూరల్

రామగుండం హౌసింగ్ బోర్డ్ కాలనీలో 29 డివిజన్ లో రోహి వాటర్ ప్లాంట్ గల్లి. గూడూరి బుచ్చిరాజశీ . ఇంటి ఎదురెదురుగా ఉన్న ఇంటి ఎదురుగా. అతని పేరు .బారి అనే వ్యక్తి ఇందిరమ్మ ఇల్లు కాంపౌండర్ వాల్ రోడ్డుపై వచ్చి గూడూరు బుచ్చి రాజం కుటుంబాన్ని ఇబ్బంది గురిచేస్తున్నాడు బెదిరిస్తూ బూతులు తిడుతూ రామగుండం మున్సిపాలిటీ ప్లానింగ్ అధికారులు సమస్య పరిష్కారం చేయాలని మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని స్థానిక బాధితులు కోరారు.



# ఏజెన్సీ ప్రాంత వాసుల అభివృద్ధే పోలీసుల ప్రధాన లక్ష్యం

**చర్ల,దుమ్ముగూడెం మండలాల్లోని పలు ఆదివాసీ గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించిన భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**



వాస్తవం : చర్ల

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి మరియు అక్కడ నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సోమవారం చర్ల,దుమ్ముగూడెం మండలాల్లోని పలు ఏజెన్సీ గ్రామాల్లో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ కమ్యూనిటీ హాళ్ళను ప్రారంభించడం జరిగింది. చర్ల మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన కుర్నపల్లి,బత్తినపల్లి, చెన్నాపురం మరియు దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప,ముల్కనపల్లి ఏజెన్సీ గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పలు కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్ళను భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చర్ల మండలం బట్టిగూడెంలో జరిగిన గ్రామోత్సవ సభలో కూడా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారధ్యంలో ఏజెన్సీ ప్రాంత వాసుల అభివృద్దే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని అన్నారు.ముఖ్యంగా చర్ల,దుమ్ముగూడెం మండలాల్లోని ప్రతి ఏజెన్సీ గ్రామానికి విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను అందించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే వారికి కమ్యూనిటీ హాళ్ళను అందించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి సమస్యలున్న పోలీసు శాఖ దృష్టికి తీసుకువస్తే,సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చర్ల సిఐ రాజువర్మ,దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ,సీఆర్పీఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ మండలంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు దేవుడి లావణ్య నరసింహారెడ్డి**

వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు దేవుడి లావణ్య నరసింహారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ దేశాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ వాసికి డాక్టరేట్ ప్రధానం

వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి ప్రశాంత్‌కు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించింది. పొలిటికల్ సైన్స్ లో విశిష్ట సాధన – జాతీయ, అంతర్జాతీయ పరిశోధన పత్రాలు వంటి వాటితో పాటు “ఇంపాక్ట్ ఆఫ్ రిజర్వేషన్స్ ఆన్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ – – ఎ స్టడీ” అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి గాను ఆయనకు పొలిటికల్ సైన్స్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీ హెచ్ డి) పట్టా మంజూరు చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కే. రాజేందర్ తెలిపారు.ఈ పరిశోధనను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం పర్యవేక్షణలో ప్రశాంత్ విజయవంతంగా పూర్తి చేశారు. పరిశోధన కాలంలో ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో 8 కి పైగా పరిశోధన పత్రాలు సమర్పించి ప్రతిభను చాటుకున్నారు.కాకతీయ యూనివర్సిటీలోనే ఎం.ఏ, ఎంసీజే చదివిన ప్రశాంత్, ఎం.ఏలో గోల్డ్ మెడల్ సాధించడం విశేషం. సాధారణ గ్రామీణ నేపథ్యంలో ప్రారంభమైన ఆయన విద్యా ప్రయాణం, డాక్టరేట్ సాధనతో ఉన్నత స్థాయికి చేరింది.ప్రశాంత్ డాక్టరేట్ సాధించిన సందర్భంగా అధ్యాపకులు, పరిశోధకులు, గ్రామస్తులు ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు.



# ఎనుముల గీతారెడ్డిని కలిసిన సర్పంచ్ నవ్య నాగరాజు గౌడ్



వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజుగౌడ్ సోమవారం మనోహరాబాద్ లోని ఓ ప్రైవేటు రెస్టారెంట్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భార్య ఎనుముల గీతారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని పేర్కొన్నారు.పార్టీ అభివృద్ధి కొరకు కష్టపడితే భవిష్యత్తు బాగుంటుందని ఆమె అన్నారు.

# పల్లెల్లో రెపరేపలాడిన బీజేపీ జెండా

వాస్తవం : వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శక్తి కేంద్రం ఇన్చార్జ్ సట్ల అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ జెండా ను సట్ల అనిల్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సుపరిపాలన అందిస్తున్న పార్టీ బీజేపీ పార్టీ అని రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యదర్శి రాయపురం కుమారస్వామి,మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు నాంపెల్లి యాకయ్య,బూత్ అధ్యక్షులు అడుప రాజు,వేల్పుల కార్తీక్, పెండోట పవన్,మల్లెపాక రాకేష్,సీనియర్ నాయకులు మంచె వెంకటేశం, దూడయ్య,సట్ల భిక్షపతి,మూల రాము,దుర్గయ్య,పోశాల సురేష్,కొట్టూరి రవి,ఎలిశాల రాకేష్,సమ్మెట విజయ్,గద్దల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణకు అవార్డు

**డాక్టర్ అన్నపూర్ణకు రాష్ట్రస్థాయి పురస్కారం**

**అత్యధిక ప్రసవాలు నిర్వహించినందుకు ఉత్తమ గైనకాలజిస్ట్**

**హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏప్రిల్ 7న ప్రదానం**

**బృంద సహకారాన్ని గుర్తించి కృతజ్ఞతలు**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ రాష్ట్ర స్థాయి ఉత్తమ గైనకాలజిస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా చేతుల మీదుగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏప్రిల్ 7న (మంగళవారం) ఈ పురస్కారం అందజేయనున్నారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో అత్యధిక సహజ ప్రసవాలు నిర్వహించినందుకు గాను ఆమెను ఉత్తమ గైనకాలజిస్ట్, ఉత్తమ డిసిహెచ్ఎస్ మెడికల్ సూపరింటెండెంట్ అవార్డులకు ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ ఈ పురస్కారంతో నాపై బాధ్యత మరింత పెరిగింది. ఇది కేవలం నా ఒక్కరి కృషి కాదు. గజ్వేల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ప్రతి ఒక్క వైద్యుడిది, సిబ్బందిది. అందరి శ్రమ, సహకారం వల్లే ఈ గుర్తింపు లభించింది. మా బృందం అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వైద్య సేవల్లో గజ్వేల్ ఆసుపత్రిని అగ్రగామిగా నిలిపినందుకు స్థానిక ప్రజలు, తోటి సిబ్బంది డాక్టర్ అన్నపూర్ణకు శుభాకాంక్షలు తెలిపారు.



# మే డే కార్యక్రమాలను విజయవంతం చేయండి

## కార్మిక వర్గ, శ్రమజీవుల హక్కుల సాధనకు ఉద్యమించాలి
## మేడే కరపత్రాలు ఆవిష్కరణ
## సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ పిలుపు

వాస్తవం : సిరిసిల్ల

కార్మిక వర్గం, శ్రమజీవులకు హక్కుల కోసం సాధించిన ప్రపంచ మే డే కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ పిలుపునిచ్చారు.సిరిసిల్లలోని బివై. నగర్ లోని కామ్రేడ్ అమృత్ లాల్ శుక్ల కార్మిక భవనంలో సోమవారం సిఐటియు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో మే 1 న జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం 140 వ. మేడే కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయడం కోసం చర్చించి 'మేడే కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి , కోడం రమణ లు మాట్లాడుతూ ....140 సంవత్సరాల క్రితం కార్మిక వర్గం వెట్టి చాకిరి విముక్తి కోసం , కార్మి



కులకు కనీస హక్కుల ఉండాలని సాగించిన వీరోచిత పోరాటం ద్వారా కార్మిక వర్గానికి కొన్ని హక్కులు వచ్చాయని, ఆ పోరాటంలో ఎంతోమంది రక్తం చిందించి ప్రాణాలర్పించడం జరిగిందని, ఆ పోరాటంలో అమరులైనటువంటి వారి త్యాగాల గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం, కష్టజీవులు అందరు మే 1న కార్మిక హక్కుల పోరాట దినోత్సవం మేడే కార్యక్రమాలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు , వ్యాపారవేత్తలకు అనుకూలంగా కార్మిక వర్గాన్ని మళ్లీ బానిసత్వం లోకి నెట్టే విధంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను హరిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చినటువంటి వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, ఇతర హామీలను అమలు చేయకుండా కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలను అవలంబిస్తుందన్నారు.కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రపంచ కార్మిక దినోత్సవం 140 వ. మేడే కార్యక్రమాలలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు , మండలాలు , గ్రామాలలో జెండా ఆవిష్కరణలు , ర్యాలీలు , సభలు , సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లా కేంద్రంలో మే 1 న అంబేద్కర్ చౌక్ వద్ద బహిరంగ సభ , భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా జరిగే మేడే కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, గురజాల శ్రీధర్, జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, జిల్లా నాయకులు గుంటుక నరేందర్, గడ్డం రాజశేఖర్, అంజయ్య, రాజన్న, గోవర్ధన్, పోచ మల్లు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## మల్యాలలో బిజెపి ఆవిర్భావ వేడుకలు

వాస్తవం: చందుర్తి

భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జెండా వద్ద మండల అధ్యక్షులు మొకిలె విజేందర్ పార్టీ జెండాను ఆవిష్కరించి, నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్లు పంపిణీ చేసి పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ నేత అల్లాడి రమేష్ మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ 1980లో స్థాపించబడినప్పటి నుంచి దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రారంభ దశలో కేవలం రెండు లోక్‌సభ స్థానాలతో రాజకీయ ప్రయాణం ప్రారంభించిన ఈ పార్టీ నేడు దేశ ప్రజల విశ్వాసాన్ని సంపాదించి జాతీయ స్థాయిలో అగ్రస్థానానికి చేరుకుందని పేర్కొన్నారు.బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొకిలె విజేందర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ వరుసగా మూ



డోసారి దేశ పాలనలో కొనసాగుతుండటం పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. రాజకీయ పార్టీ అయినప్పటికీ, దేశం, ధర్మం, అభివృద్ధి కోసం కట్టుబడి పని చేసే ఏకైక పార్టీ బీజేపీ అని పార్టీ సిద్ధాంతాలు, జాతీయ భావజాలం, దేశభక్తి, సేవా దృక్పథంతో కార్యకర్తలు మరింత చురుకుగా ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు పెరుక గంగరాజు, మర్రి మల్లేశం, కొత్తపేట సర్పంచ్ నరేష్, ఉపాధ్యక్షులు మట్కం మల్లేశం, కార్యదర్శి అయోధ్య పరశురాములు, యువమోర్చా అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు చిలుముల హనుమయ్య చారి, ఎద్మల శ్రీనివాసరెడ్డి, మారుపాక దేవయ్య, చర్లపల్లి మహేష్, తీపిరెడ్డి మనోహర్ రెడ్డి, నీతికుంట బాలు, మోకినపల్లి మల్లేశం, జలగం శ్రీనివాస్, మారుపాక రమేష్, ఏగోలపు గణేష్, గంగాధర సురేష్,ధర్మపురి శ్రీనివాస్, వెంకన్న, మోహన్ రావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే మల్యాల బిజెపి పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుతూ ... 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ ఏర్పడిన నాటినుండి అంచెలంచెలుగా ఎదుగుతు నేడు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా అవతరించిందని, ఇద్దరు ఎంపీల నుండి అటల్ జీ నేతృత్వంలో ప్రభుత్వాన్ని స్థాపించి నరేంద్ర మోదీ నాయకత్వంలో సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ అనే సిద్ధాంతంతో జాతి, మత, కుల భేదం లేకుండా దేశంలోని ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలను దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న రాజకీయ పార్టీ కేవలం బిజెపి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మదన్ రావు, శ్రీనివాస్, సుధాకర్, సతీష్, శ్రీనివాస్, గంగాధర్, జలంధర్ , రాజేశం,సాయి కృష్ణ, ముఖేష్,తదితరులు పాల్గొన్నారు.

# రామగిరిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పార్టీ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్

వాస్తవం : రామగిరి

రామగిరి మండలంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి,మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ వాది డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చక భారత్ విభజన కాశ్మీర్ కు ప్రత్యేక హోదా కల్పిస్తూ ఆర్టికల్ 370 నీ ప్రోత్సహించిన కాంగ్రెస్ పార్టీ నుండి బయటకు వచ్చి 1951 అక్టోబర్ 21వ తేదీన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీని స్థాపించడం జరిగిందని దేశంలోనే తొలి హిందూ వాది పార్టీగా ఈ పార్టీ అవతరించిందనీ ఒకే దేశంలో రెండు



రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు రెండు జెండాలు ఉండకూడదని ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన్ ధో నిషన్ నహి చలేంగే అనే నినాదంతో ముఖర్జీ పోరాటం చేశారని అయన అన్నారు.1953 ముఖర్జీ మరణాంతరం ఎన్నో ఒడిదోడుగులు ఎదుర్కొంటూ 1977లో అద్వానీ,వాజ్ పాయ్ ఆధ్వర్యంలో జనసంఘ్ పార్టీ జనత పార్టీలో విలీనం చేయడం జరిగింది.అంతేకాకుండా 1977 సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి తొలి కాంగ్రెస్ హేతర ప్రభుత్వంగా అవతరించిశీదాని క్రమేపి రెండు సంవత్సరాల వ్యవధి లోనే పార్టీలో చిరికలు మొదలై నాటి జనసంఘ్ నేతలు జనతా పార్టీ నుండి బయటకు వచ్చి 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీనీ స్థాపించడం జరిగిందనీ అన్నారు.తొలుత కేవలం రెండు సీట్లతో మొదలైన ఈ పార్టీ ప్రస్థానం ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందనీ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాలను సవరిస్తూ ప్రపంచంలోనే భారతీయ విశ్వ గురువుగా నిలిపేందుకే బిజెపి పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్ సీనియర్ నాయకులు పొన్నం సదానందం కార్యదర్శి కొత్త కమలాకర్ ఓబీసీ అధ్యక్షుడు మైదాన్ సందీప్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ముక్కెర మణికంఠ,బాధ్రపు కృష్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కుల సాధన వరకు పోరాటం కొనసాగుతుంది

## తుడుం దెబ్బ నాయకుల హెచ్చరిక

మందమర్రి, ఏప్రిల్ 6(వాస్తవం)

గిరిజన, ఆదివాసి తుడుం దెబ్బ నాయకులు సోమవారం మందమర్రి పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణ లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శి గంట సత్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంజి రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పటికీ గిరిజనులకు సరైన న్యాయం చేకూరడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతాలు మొత్తం ఐదవ షెడ్యూల్ ప్రాంతాలుగా ఉన్నప్పటికీ, అమలులో ఉన్న చట్టాలు సక్రమంగా అమలు కావడం లేదని తెలిపారు. గిరిజన భూములు గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లాయని, సీలింగ్ యాక్ట్‌ను కఠినంగా అమలు చేసి ఆదివాసుల భూములను వారికి తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. సుమారు 8 లక్షల ఎకరాలకు పట్టాలు ఇప్పటికీ ఇవ్వలేదని, వాటిని తక్షణమే అందజేయాలని, పోడు భూములకు కూడా పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులగణన నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆదివాసీలను ప్రత్యేకంగా గుర్తించాలని, ఆదివాసీలకు ప్రత్యేక మతంగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర మతస్తుల మాదిరిగా ఆదివాసీలను కూడా ప్రత్యేక మతంగా గుర్తించడం ద్వా




రా వారి జనాభా స్పష్టంగా తెలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాదా బైనామా ద్వారా భూముల రిజిస్ట్రేషన్ జరుగుతోందని, ఏజెన్సీ ప్రాంతాలలో దీనిని అమలు చేయవద్దని, జీఓ 76 అమలు చేయకూడదని వారు కోరారు. అలాగే జీఓ నంబర్ 3 ను సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో, ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం జరిగేలా కొత్త జీఓను తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాలను కలుపుకొని కొత్త నియోజకవర్గాలను ఏర్పాటు చేసి శాసనసభ, పార్లమెంట్ స్థానాలను సృష్టించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది నియోజకవర్గాలలో ఈ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తుడుం దెబ్బ సంస్థ నాలుగు వర్గాలుగా విడిపోయిన కారణంగా ఆదివాసీలకు న్యాయం జరగడం లేదని, అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మే 3వ తేదీన వరంగల్ గిరిజన భవన్‌లో భారీ స్థాయిలో మహాసభ నిర్వహించనున్నట్లు ప్రకటించి, అన్ని వర్గాల ఆదివాసీలు ఈ సభకు హాజరుకావాలని కోరారు. మందమర్రి ప్రాంతం ఏజెన్సీ ప్రాంతంగా ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ లేకపోవడం వల్ల స్థానిక ఆదివాసీలకు అన్యాయం జరుగుతోందని తెలిపారు. భద్రాచలం, పాల్వంచ, ఆసిఫాబాద్ ప్రాంతాల మాదిరిగా మందమర్రిని కూడా మేజర్ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల లేదా ఆసిఫాబాద్ ప్రాంతాలను పార్లమెంట్ నియోజకవర్గాలుగా ఏర్పాటు చేసి ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వట్టెం కన్నయ్య (తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు), పుర్ల బాకా వెంకటరత్నం (రాష్ట్ర నాయకులు), ఈశం కృష్ణ (రాష్ట్ర నాయకులు), పెద్ది భార్గవ్ (నాయక కోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు), భీమిని సంజీవ్ (ఫోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా కార్యదర్శి), మేసినేని పోశం (మందమర్రి మండల నాయకులు) పాల్గొన్నారు.

# బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రాష్ట్ర పురస్కారం

## నేడు మంత్రి చేతుల మీదుగా అవార్డు ప్రధానం

వాస్తవం : కామారెడ్డి ప్రతినిధి

బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి గతంలో ఉత్తమ సేవలు అందించి ఎన్నో అవార్డులు అందుకున్న మరచిపోక ముందే తాజాగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ చూపిన ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆసుపత్రులను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. అందులో మన బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఉండడం మన నియోజకవర్గానికి గర్వ కారణం. బాన్సువాడ ఆసుపత్రిలో అధికంగా ప్రసవాలు జరగడంతో బాన్సువాడ ఆసుపత్రిని ప్రభుత్వం ఉత్తమ ఆసుపత్రిగా ఎంపిక చేసింది. హైదరాబాదులోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ విజయభాస్కర్ అవార్డును అందుకోనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఉత్తమ అవార్డు రావడంతో వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ సూపరింటెండెంట్ విజయభాస్కర్ ను అభినందించారు. అవార్డు మరింత బాధ్యతను పెంచింది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా...డాక్టర్ విజయ భాస్కర్ (సూపరింటెండెంట్) బాన్సు



వాడ ఏరియా ఆసుపత్రికి అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచిందని సహకారం అందిస్తున్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి ఈ అవార్డు అంకితం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,సబ్ కలెక్టర్ కిరణ్మయి కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే వారికి మరిన్ని వైద్య సేవలు అందించేదుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని వారు తెలిపారు.

# హిందూ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ




వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న ఉపమండల హిందూ సమ్మేళనం సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. గొల్లపల్లి గీతా మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ రాచర్ల రఘురామశర్మ గారు మరియు కమిటీ సభ్యులు పాల్గొని కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



వాస్తవం : అడ్డగూడూరు

మండల కేంద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ననుబోతు సైదులు యాదవ్ నాయకులతో కలిసి సోమవారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జన సంఘ్ నుంచి 1980 ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ,దీందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్ పెయి, ఎల్.కె అద్వానీ ఆధ్వర్యంలో బిజెపి గా అవతరించిందన్నారు. ఇద్దరు ఎంపిలతో మొదలుకొని ఇప్పుడు మూడోసారి అధికారంలోకి వచ్చిందని, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. బిజెపితోనే దేశ అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కూరాకుల అరుణ, లింగాల శ్యాంసుందర్ రెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి, దేశ బోయిన నాగరాజు, నర్సిరెడ్డి, కొత్తోజు నవీన్ కుమార్, లింగాల నరసింహ గౌడ్, కూరాకుల యాదగిరి, కేశబోయిన యాకస్వామి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో విశ్వ గురువుగా భారత్

## తోకల శ్రీనివాసరెడ్డి
## పార్టీ ఆవిర్భావ దినోత్సవం
## సందర్భంగా జెండా ఆవిష్కరణ

వాస్తవం : రాజేంద్రనగర్

నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత్ ప్రపంచంలో విశ్వగురువుగా నిలుస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ యజ్ఞంలో భాగమైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, మద్దతు దారులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం 47వ బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో తోకల శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్ డివిజన్లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... శ్యాం ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమైన బిజెపి పార్టీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు ప్రయోజనం చేకూ



రాలనే ఉద్దేశంతో బిజెపి పార్టీ పనిచేస్తుందన్నారు. వాజపేయి, అద్వానీ తదితర అగ్ర నేతల మార్గదర్శనంలో అమిత్ షా, జేపీ నడ్డా నాయకత్వంలో ప్రపంచంలోనే భారతదేశం శక్తివంతంగా తయారైందని పేర్కొన్నారు. పౌరులందరికీ రాజకీయ, ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని, స్వేచ్ఛను కల్పించి శక్తివంతమైన ప్రజాస్వామిక రాజ్యాంగంగా భారతదేశాన్ని తీర్చిదిద్దడమే పార్టీ ఆశయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్. మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, విజయ్ కుమార్, జోగి రవి, రావుల భాస్కర్, బొమ్మరాజు, నరసింహ, పాండు యాదవ్, సంతోష్ గౌడ్, శ్రీనివాస్, శంకర్ రెడ్డి, పలు డివిజన్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత

## చెన్నూరులో షీ టీమ్ అవగాహన సదస్సు

వాస్తవం : మంచిర్యాల

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ పర్యవేక్షణలో చెన్నూరు ఇన్స్పెక్టర్ బన్సీలాల్, మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్.ఐ.లు హైమ, ఉషారాణి ఆధ్వర్యంలో చెన్నూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలో విద్యార్థినుల భద్రత మరియు మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల చోటుచేసుకున్న ఘటనలు---ఒక విద్యార్థిని క్రిమిసంహారక మందు తాగి మృతి చెందడం, మరో ఎనిమిదో తరగతి విద్యార్థిని హాస్టల్‌లో ఆత్మహత్యాయత్నం చేయడం---వంటి సంఘటనలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థినుల్లో మనోధైర్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ బన్సీలాల్, ఎస్.ఐ.లు మాట్లాడుతూ పరీక్షల్లో తక్కువ మార్కులు రావడం లేదా ఏదైనా విషయంలో ఓడిపోవడం జీవితాంతం ప్రభావం చూపదని, అది ఒక నేర్చుకునే ప్రక్రియ మాత్రమేనని వివరించారు. ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని విద్యార్థినులకు సూచించారు. అలాగే యోగా, ధ్యానం మరియు శ్వాస వ్యాయామాల ద్వారా ఒత్తిడిని ఎలా తగ్గించుకోవచ్చో వివరించారు. తమ సమస్యలను మనసులో దాచుకోకుండా నమ్మకమైన స్నేహితులు, ఉపాధ్యాయులతో పంచుకోవాలని సూచించారు. షీ టీమ్ సేవలు మరియు వాటి ఉద్దేశాన్ని వివరించి, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ నంబర్ 8712659385 లను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత అవసరమని, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో గుర్తుతెలియని వ్యక్తులతో స్నేహం చేయడం, వ్యక్తిగత వివరాలు మరియు ఫోటోలు పంచుకోవడం వంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్ వేధింపులకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు లేదా సమీప సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ లోకి చేరికలు



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికారి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీకి చెందిన అనేక మంది యువకులు పార్టీలోకి చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్ సమక్షంలో యువకులు చేరారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన యువకులకు పార్టీ కండువాలు కప్పి, వారికి హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దండు వినోద్ మాట్లాడుతూ....యువతకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సరైన వేదిక అని, ప్రజల సమస్యల పరిష్కారంలో యువత పాత్ర కీలకమని అన్నారు. భవిష్యత్తులో మరింత మంది యువకులు పార్టీ సిద్ధాంతాలను నమ్మి ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందమర్రిలో సెక్యూరిటీ గార్డుల ఆందోళన

## 220 కుటుంబాలు ఉపాధి కోల్పోయిన దుస్థితి
## కొత్త టెండర్ వెంటనే పిలవాలని
## సిఐటియు డిమాండ్
## పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక

వాస్తవం : మందమర్రి

మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల కొత్త టెండర్ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా దాదాపు 220 కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సమస్యపై ఎస్సికెఎస్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన, ఆందోళనకు పిలుపునివ్వగా భారీ సంఖ్యలో సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు. సోమవారం మందమర్రి మార్కెట్ ఏరియాలో అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందజేసిన అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పోరాటానికి మద్దతుగా సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీతో పాటు మున్సిపల్ యూనియన్ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా సేవలందిస్తున్న కార్మికులను టెండర్ ఆలస్యాన్ని కారణంగా చూపుతూ ఉపాధి నుంచి దూరం చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులుగా "రేపు, మాపు" అంటూ టెండర్ ప్రక్రియను లాగడం వల్ల కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. సంస్థ ఆస్తులను కాపాడే సెక్యూరిటీ గార్డులకే పని రక్షణ లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఏరియా జీఎం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్త టెండర్ పిలిచి, పాత కార్మికులందరినీ ఎలాంటి షరతులు లేకుండా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల పోరాటానికి సిఐటియు అనుబంధ సంఘాలన్నింటినీ, ప్రజల మద్దతును కూడగట్టి పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, బెల్లంపల్లి మండల కార్యదర్శి చల్లూరి దేవదాస్, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాసర్ల రాజాలింగు, పెద్ద సంఖ్యలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.




## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




వాస్తవం : మోత్కూర్

ఈరోజు భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని బిజెపి మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి జెండాను అధ్యక్షులు చాడా మంజుల రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి నేటితో 46 సం. రాలు పూర్తిచేసుకుని విజయవంతంగా 47వ వసంతంలోకి అడుగుపెడుతున్నామని తెలిపారు. బిజెపి 1980 ఏప్రిల్ 6న ఆ రోజున ఉన్నటువంటి నాయకులు అటల్ బీహార్ వాజ్పేయి గారి అధ్యక్షతన ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతంగా, అంత్యోదయ స్ఫూర్తిగా, దేశమే ప్రథమము అనే లక్ష్యం తోటి ఈ పార్టీ స్థాపించబడిందని, ఇద్దరు ఎంపీలతో ప్రారంభమై నేడు దేశంలోని సుమారు 22 రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని అదేవిధంగా నేడు సుమారు 15 కోట్ల మంది సభ్యత్వంతో ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని తెలిపారు. అదే విధంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గత 12 సంవత్సరాల కాలంలో భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తుందని, సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ అనే అభివృద్ధి మంత్రం తోటి దేశంలోని ప్రతి పల్లె, ప్రతి గడప అభివృద్ధి చెందే విధంగా సహకారంతోటి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య ,పట్టణ నాయకులు సజ్జన మనోహర్, పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నపు సత్యనారాయణ, ఎడ్లరాము, రాధారపు మల్లేశం,గుంటి సతీష్, గొడుగు చంద్రమౌళి, మధు సోమేశ్వర్, వారాల సందీప్ తదితరులు పాల్గొన్నారు. చాడామంజుల బిజెపి పట్టణ అధ్యక్షులు మోత్కూర్.

# ప్రతిభను కొనియాడిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో ఉన్న వాసు ఆర్ట్ గ్యాలరీని సోమవారం సందర్శించారు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్. ఎమ్మెల్యే కి ఆర్ట్ గ్యాలరీ యజమాని వాసు ఎమ్మెల్యే( నవీన్ యాదవ్ చిత్రపటం) చిత్రపటాని అందించి శాలువాతో సన్మానించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్యాలరీలో ఉంచిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. వాసు ఎంతో నైపుణ్యంతో "చేతితో చిత్రించిన చిత్రాలు" (హ్యాండ్ పెయింటింగ్)గా రూపొందించడం పట్ల వి.నవీన్ యాదవ్ వాసు కి అభినందనలు తెలిపారు. ప్రకృతి దృశ్యాలు, దేవుళ్ల చిత్రాలు ఎంతో అందంగా, ఆకర్షణీయంగా రూపకల్పన చేశారని వాసు ప్రతిభను ఎమ్మెల్యే కొనియాడారు. ఇలాంటి కళను ప్రోత్సహించడం ఎంతో అవసరమని, వాసు కృషి అభినందనీయమని తెలిపారు. స్థానికంగా ఇలాంటి ఆర్ట్ గ్యాలరీలు కళాకారులకు మంచి వేదికగా నిలుస్తాయని ఎమ్మెల్యే అన్నారు.



# మాల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

### మాల సంఘం అధ్యక్షులు మాలెం మధు

వాస్తవం : రామగుండం

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రామగుండం నియోజకవర్గం మాల సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. రాబోవు ఏప్రిల్ 14 తేదీన అంబేద్కర్ గారి 135 వ జయంతి పురస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించుకుని కార్యక్రమాలు కార్యచరణ కోసం విచారించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ 14న జరగబోయే అంబేద్కర్ జయంతిని పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షులు మాలెం మధు, ప్రధాన కార్యదర్శి మగ్రి ఐలయ్య, ప్రధాన సలహాదారులు దేవ వెంకటేశం ,కడమండ్ల శ్రీహరి, అధికార ప్రతినిధి బొమ్మ వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులు సర్వం శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హిందువుల రాజేశం ,ఎరుకల లక్ష్మణరావు




,దాసరి రామస్వామి, ఉపాధ్యక్షులు పిట్టల వెంకటి, గౌరవాధ్యక్షులు ఎరుకల లింగమూర్తి, క్యాషియర్ దాసరి వెంకటేశ్వర్లు, మాల సంఘం కోఆర్డినేటర్ నంది నరేష్, మాజీ కార్పొరేటర్లు కత్తెర మల్ల రమేష్ , ఎల్కలపల్లి సర్పంచ్ ఎరుకల అంజన్న, డివిజన్ కార్పొరేటర్ దాసరి విజయ్, దొంత శ్రీనివాస్ ,కిరణ్, దాసరి కాంతయ్య, పసరగొండ రామ్ కీ ,బైరం దిలీప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆహారభద్రంపై అవగాహన





వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్లజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ నగేష్ అధ్యక్షతన ఆహార భద్రత అధికారి అనూష గారు ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల అథారిటీ ఇండియా నిర్వహించే ఆహార భద్రత ప్రమాణాల గురించి వివరిస్తు ఆహార నిల్వలు నిర్ణీత కాలంలో పూర్తి చేయవలసిందిగా తెలియజేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత మాట్లాడుతూ... వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించవలసిందిగా, తెలియజేశారు.జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ గద్దం నగేష్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆహార కల్తీ నివారించాలని లేకపోతే క్యాన్సర్ లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఆహార భద్రత యందు మహిళల ప్రాముఖ్యత తెలియజేస్తుప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిందిగా సూచించినారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఇట్ రైట్ వాక్ ఆరోగ్యశాఖ, ఆహార భద్రత శాఖ సమన్వయంతో ఈట్ హెల్తీ, ఈట్ సేఫ్, ఈట్ సస్టైనబుల్ అనే నినాదంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం, ఆశా వర్కర్ లు, అంగన్ టీచర్ లు, మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్, నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్, ఎస్సీ, ఎస్టీ కాలేజ్ స్టూడెంట్స్, డిప్యూటీ డెమో రాజకుమార్ పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడానికే ఎన్.సి.డి. వైద్య శిబిరం

### తహసీల్దార్ సుమన్,సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు

వాస్తవం : రామగిరి

ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడానికే ఎన్.సి.డి. వైద్య శిబిరం నిర్వహించారని రామగిరి మండల తహసీల్దార్ పర్పంది సుమన్,సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు లు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఎన్.సి.డి.వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించడం లక్ష్యంగా పెట్టుకుని ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా 30 సంవత్సరాలు పైబడిన గ్రామస్తులు తప్పనిసరిగా హాజరై తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో ముఖ్యంగా షుగర్ (మధుమేహం),బీపీ (రక్తపోటు) పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయని,ఈ పరీక్షల ద్వారా ముందుగానే వ్యాధులను గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం సాధ్యమవుతుందన్నారు. ఈ శిబిరం ద్వారా గ్రామ ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెం



పొందించడం, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం లక్ష్యంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాధ్రపు ప్రవళిక-ప్రశాంత్,ఏఎన్ఓ అల్వాల రమ్య,పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్,ఎంఎల్ హెచ్ పి కర్రావుల నవ్య,ఏఎన్ఎం మన్నాల రాణి,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్,ఆశా వర్కర్లు గద్దం సునీత,అంగురి విజయలక్ష్మి,మేడ స్వరూప, పంజా శాంత,తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలోఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



వాస్తవం : అందోల్

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జోగిపేట పట్టణంలో వైభవంగా నిర్వహించారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధిష్ఠానం పిలుపు మేరకు బీజేపీ జెండానుఆవిష్కరిం చారు.బిజెప కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు కదల రాములు ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయం వద్ద బిజెపి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ అధ్యక్షులు రాములు మాట్లాడుతూ దేశం కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు ఈ రోజు ఒక ప్రేరణ అని బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు దేశభక్తి, సేవ, సుశాసనం కోసం నడిచే ఒక మహోన్నత ఉద్యమన్నారు. బీజేపీ జెండా ఎగురుతున్న ప్రతి క్షణం, “సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్” అనే మా సంకల్పాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లే దిశగా, ప్రతి కార్యకర్తగా మన బాధ్యతను నెరవేర్చుదాం అని అన్నారు.కార్యక్రమంలో బిజెపి నాయకు లు పావని సుమన్ శివశంకర్ జగన్నాథం,భూమయ్య దామోదర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

